ప్రజాశక్తి

గురువారం 20 ఫిబ్రవరి 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కాలుష్యంపై నిర్లక్ష్యం

కూలింగ్ కెనాల్లో బూడిద కలుపుతున్న ఎన్‌టిటిపిఎస్ అధికారులు

ఫిల్లర్ బెడ్లు దెబ్బతిని 104 గ్రామాలకు తాగునీరు బంద్





ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాలుష్య ప్రభావిత ప్రాంతాల పట్ల నార్ల తాతారావు ధర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టిటిపిఎస్) అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. కాలుష్యం కారణంగా తాగునీటికి స్థానిక గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు. ప్లాంట్ నుంచి విడుదలవుతున్న బూడిద నీటిని కాల్వ ద్వారా కూలింగ్ కెనాల్‌లో అధికారులు కలుపుతున్నారు. దీంతో కూలింగ్ కెనాల్ నుంచి పంప్‌హౌస్‌కు వచ్చే నీటిలో బూడిద కలిసి ఫిల్టర్ బెడ్లు బ్లాక్ అయ్యాయి. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మంగళవారం రాత్రి నుంచి నీటి శుద్ధిని నిలిపివేశారు. ఈ నేపథ్యంలో సుమారు 27.9 ఎంఎల్‌డబ్ల్యు నీటి సరఫరా నిలిచిపోయింది. బూడిద నీరు కూలింగ్ కెనాల్‌లో కలవడం ఆగే వరకు ఫిల్టర్ బెడ్లు పనిచేయవని అధికారులు చెబుతున్నారు. వీటిని పున:ప్రారంభించి గ్రామాలకు తాగునీటి సరఫరా చేయాలంటే మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు. నియోజకవర్గం మొత్తానికి తాగునీటిని సరఫరా చేసే పైప్‌లైన్లు కూలింగ్ (మిగతా 2లో)

వేసవి ప్రణాళిక సిద్ధం : కమిషనర్



సమావేశంలో మాట్లాడుతున్న విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ

వేసవిలో విజయవాడ నగర పాలక సంస్థ కల్పించే సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోకూడదని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం కార్పొరేషన్ ప్రథమ కార్యాలయంలో గల నూతన భవనంలోని సమావేశపు హాల్లో ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ప్రత్యేకించి త్రాగునీటి సరఫరాలో కొండ ప్రాంతాలకు ఎటువంటి లోటు లేకుండా నీటి సరఫరా జరగాలని అన్నారు. అందుకు అనుగుణంగా కావాల్సిన వాహనాలను, వాటర్ ట్యాంకర్లను, సమకూర్చుకోవాలని. జనాభా ఎక్కువగా ఉన్నచోట త్రాగునీటి సౌకర్యాలను మరింత పెంచాలని, కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కావలసిన చర్యలను తీసుకోవాలని. గత సంవత్సరంలో మంచి నీటి సమస్యలు ఉన్న ఇల్లులు, ప్రదేశాలు ను దష్టిలో ఉంచుకొని ముందుగానే వారికి నీటి సరఫరా అయ్యేటట్టు ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని ప్రాజెక్టులు, పార్కుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రస్తుతం ఉన్న అన్ని బోరులను ఉపయోగంలోకి తీసుకురావాలని, అసిస్టెంట్ ఇంజనీర్లు అందరూ ప్రజలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకొని వారి ఇబ్బందులను కనుక్కొని, వారికి అన్ని అవసరాలు తీరేటట్టు, ఇబ్బందులు లేకుండా చూసేటట్టు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్స్ సత్యనారాయణ, పి సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల్లో నిరాశ !



- ఉపాధి దొరకదు... భృతి లేదు
- ఉపాధి కల్పనా కేంద్రంలో 28,127 మంది నమోదు
- బిటెక్, ఎంటెక్, పీజీ విద్యార్థులు 55 వేల మంది

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకు వస్తాం. పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తాం. ఉద్యోగాల కల్పనలో ఆలస్యం అయితే నిరుద్యోగులకు ప్రతి నెలా రూ. 3 వేలు భృతి చెల్లిస్తాం.' సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు ఇచ్చిన హామీ. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తయినా ఈ హామీలు ఆచరణకు నోచుకోలేదు. బతుకుదెరువుకు ఉద్యోగమో, లేకుంటే నిరుద్యోగ భృతి వస్తుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది.

ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా వున్న 18 వేల పోస్టులు భర్తీ చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయ. దీనికి తోడు ప్రభుత్వాలు మాటలు చెప్పిన విధంగా క్షేత్రస్తాయిలో ప్రయివేటు పెట్టుబడులు పరిశ్రమలు రాకపోవడం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు మూతపడటం సమస్యగా మారింది. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగం లభిస్తుందనే గ్యారెంటీ లేకుండా పోయింది. బిటెక్, ఎంటెక్, పిజి, ప్రొఫెషనల్ కోర్సులు(డిగ్రీ) పూర్తి చేసిన వారిలో అత్యధికులకు కనీస ఉపాధి దొరకడం గగనంగా లేదు. టెక్నికల్, పిజి కోర్సులు పూర్తి చేసిన వారు విశాఖపట్నం కేంద్రంగా ఉన్న కార్యాలయంలోనూ, డిగ్రీ పూర్తయిన వారు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటున్నారు. ఉమ్మడి కృష్ణాలో 28, 127 మంది ఉద్యోగాల కోసం జిల్లా ఉపాధి కల్పనా సంస్థ (ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్)లో నమోదు చేయించుకున్నారు. ఎస్‌సిలు 7,766, ఎస్‌టిలు 1,655, బిసిలు 10,115, ఓసిలు 8,591 మంది ఉన్నారు. బిటెక్, పిజిలు పూర్తి చేసిన వారు మరో 55 వేల మందికిపైగా ఉంటారని అంఛనా. మొత్తం 83 వేలకుపైగా ఉన్న నిరుద్యోగులు ఉద్యోగాలు కల్పించాలని, లేకుంటే ఆలోపు ఎన్నికల్లో ప్రకటించిన విధంగా భృతి అందించాలని కోరుతున్నారు.

సామాజిక న్యాయం దూరం

ఆర్థికంగా సామాజికంగా అట్టడుగు వర్గాల్లోని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు (మిగతా 2లో)

పారిశుధ్య నిర్వహణ

ప్రైవేటీకరణ ?

- ఆప్కాస్ నుంచి కాంట్రాక్టర్ల చేతిలోకి కార్మికులు !
- మార్చిలోగా అమలుకు ప్రభుత్వం కసరత్తు
- ఆందోళనలో మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ

"మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో...పరిసరాలనూ అలాగే ఉంచుకోవాలి. అప్పుడే రాష్ట్రం శుభ్రంగా ఉంటుంది. స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుంది. దీని కోసం నెలలో ఒక రోజు (మూడో శనివారం) అందరం కలిసి పని చేద్దాం" అని ఇటీవల కందుకూరులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే విజయవాడ 63వ డివిజన్ రాజీవ్‌నగర్, ఆయుర్వేద హాస్పిటల్ ప్రాంతంలో ఈనెల 15న జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి కెవిజయానంద్, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పరిశుభ్రతపై ప్రజలకు ఉపదేశాలు ఇచ్చారు. ఇలా (మిగతా 2లో)



ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాశక్తి-విజయవాడ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్‌ఎ) మన్నే సుధీర్ సస్పెండ్ చేస్తూ కలెక్టర్ డా.జి.లక్ష్మీశ బుధవారం ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలో సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

ప్రైవేటీకరణ?

రాష్ట్రంలోని ప్రతి మునిసిపాలిటీ, కార్పొరేషన్లలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొని "స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్"పై ప్రచారాన్ని ఊదరగొడుతున్నారు. సంస్కరణల్లో భాగంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చిన ఈ రకమైన ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ ప్రచారం, ఉపదేశాల లోగుట్టును పరిశీలిస్తే... పారిశుధ్య నిర్వహణ, పారిశుధ్య కార్మికుల భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని అర్థమవుతుంది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది మాసాల్లో పారిశుధ్య కార్మికులకు మేలు చేయకపోగా, కీడు చేసే చర్యలకు మాత్రం ఉపక్రమిస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న 'ఆప్కాస్' విధానం స్థానంలో కాంట్రాక్టీకరణ (ప్రైవేటీకరణ) విధానం అమలుకు సిద్ధమవుతోంది. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను క్రమబద్ధీకరిస్తామని, వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం విస్మరిస్తోంది. అంతేగాక అసలుకే ఎసరుపెట్టే నిర్ణయాలు తీసుకుంటోంది. పట్టణాలు, నగరాల్లో పారిశుధ్య నిర్వహణను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం, తద్వారా పారిశుధ్యం, ప్రజారోగ్య విభాగాలకు నిధుల కేటాయింపును క్రమంగా కుదించే ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రభుత్వం భరిస్తూ వస్తున్న ఈ భారాన్ని ప్రజలకే భరించాలనే దిశగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో విజయవాడ నగరంలోని మురికివాడలు, కొండ ప్రాంతాలు, రైల్వే, కాల్వగట్ల వెంట చెత్త కుప్పలు పేరుకుపోయి కుళ్లి కంపుకొడుతున్నాయి. ఓ వైపు కార్మికుల కుదింపు, నిధుల లేమి, మరోవైపు కాంట్రాక్టీకరణ చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఈనేపథ్యంలో "స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ దివస్" నినాదంతో పారిశుధ్య నిర్వహణ, కార్మికుల పరిస్థితి పెనంమీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా ఉండే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. కాంట్రాక్టీకరణ అమలైతే కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని భావిస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ కూడా మరింత అధ్వానంగా తయారవుతుందని అంటున్నారు. కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి..కార్మికులు పని చేయాల్సి వస్తుందని చెబుతున్నారు. కాంట్రాక్టర్లు తమ చేతుల్లో ఉంచుకొని శ్రమ దోపిడీ చేసే అవకాశం ఉందని, అతి తక్కువ వేతనాలు, పని భద్రత లేకపోవడం, చట్టాలు వర్తించకపోవడం, సమయానికి వేతనాలు రాకపోవడం వంటివి తెరపైకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏదైనా ప్రమాదంలో కార్మికుడు మరణిస్తే మృతుని కుటుంబానికి విఎంసి అధికారులు రూ.5 లక్షల వరకు నష్టపరిహారం ఇచ్చేవారు. కాంట్రాక్టర్ పద్ధతి వస్తే ఈ పరిహారం కూడా ఉండదని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. టిడిపి నేతలే పారిశుధ్య కాంట్రాక్టర్లగా అవతారం ఎత్తే ప్రమాదం ఉందని, కార్మికులపై బెదిరింపులు, దాడులు పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్‌తో కార్మికులు, కార్మిక సంఘాలు మాట్లాడే పరిస్థితి ఉండదు. మార్చిలోపు ప్రస్తుతం ఉన్న ఆప్కాస్ విధానం స్థానంలో కాంట్రాక్ట్ పద్ధతిని తీసుకొచ్చేందుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఎకెటిపి విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌లో (ఎన్‌ఎంఎంఎస్) ఉత్తీర్ణత సాధించిన సత్యనారాయణపురంలోని ఏకెటిపి ఉన్నత పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల వెయ్యి రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు రూ.48 వేలు విద్యార్థుల బ్యాంకు ఖాతాకు కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరీక్ష కేవలం ప్రతిభ ఆధారంగానే జరుగుతుందన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 13 మందిని, ప్రత్యేక శిక్షణ ఇచ్చిన స్వాతిరాణి, భారత లక్ష్మి, ముని లక్ష్మిలను సత్కరించారు. స్కాలర్షిప్లు పొందిన 13 మంది విద్యార్థులకు సోషల్ మాస్టారు నరసింహారావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి సుబ్బలక్ష్మి, కెవియన్ రాజ్యలక్ష్మి, ప్రభాకర్, హక్, కృష్ణారావు పాల్గొన్నారు.



రవాణా రంగానికి ఈశ్వరరావు సేవలు అభినందనీయం



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రవాణా రంగానికి వై.వి.ఈశ్వరరావు చేస్తున్న సేవలు నిరుపమానమని ఆలిండియా మోటార్ ట్రాన్స్ పోర్టు కాంగ్రెస్ చైర్మన్, సిమ్టా ప్రధాన కార్యదర్శి డా. జి.ఆర్. షణ్ముగప్ప అన్నారు. ఆలిండియా మోటార్ ట్రాన్స్ పోర్టు కాంగ్రెస్ సౌత్ జోన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు అభినందనభ ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నాగుమోతు రాజా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో షణ్ముగప్పతో పాటు లారీ ఓనర్స్ స్టీరింగ్ కమిటీ కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాదరావు, ఏపీ లారీ ఓనర్స్ సంఘం అధ్యక్షులు పి.గోపాల్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, లారీ ఓనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రావి గోపాలరావు, లారీ ఓనర్స్ స్టోర్స్ అధ్యక్షులు కోనేరు వెంకట రమేష్, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ఐలా చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు పాల్గొని ఈశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు.

నిరుద్యోగుల్లో నిరాశ !

ఎక్కువ మంది ఉపాధి కల్పనకు దరఖాస్తు చేశారు. ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలు భర్తీ చేయకపోవడంతో రిజర్వేషన్లకు వీరంతా దూరం అవుతున్నారు. ప్రభుత్వాలు సామాజిక న్యాయాన్ని ఎండమావిగా మార్చేస్తున్నాయని ఆయా తరగతులు ప్రజలు వాపోతున్నారు.

పాతవి మూత... అరకొరగానే కొత్త పరిశ్రమలు

జిల్లాలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లో చక్కర పరిశ్రమలు ప్రధానంగా ఉండేవి. హనుమాన్ జంక్షన్, ఉయ్యూరు, లక్ష్మీపురంల్లో ఏర్పాటైన ఈ పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి కల్పించాయి. ప్రభుత్వాల విధానాలతో నష్టాల పాలైన రైతులు చెరకు పంట సాగును క్రమేణా తగ్గించి వేశారు. ఈ నేపథ్యంలో హనుమాన్ జంక్షన్, లక్ష్మీపురంలోని చెక్కర కర్మాగారాలు మూతపడ్డాయి. వీటితోపాటు విజయవాడ సమీపంలోని స్పిన్నింగ్ మిల్లు మూతపడింది. ఈ పరిశ్రమల్లో పనిచేసే వేల మంది ఉద్యోగ, కార్మికులు ఉపాధి కోల్పోయారు. 2013లో బాపులపాడు మండలం మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో ఎకరం రూ. 16. 5 లక్షలకు, గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) పార్కులో ఎకరం రూ. 8 లక్షలకు పారిశ్రామిక వేత్తలకు భూములను అప్పగించినా అరకొరగానే పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

డాక్యుమెంట్ పోయినది

నా పేరు పెనుబోతు సత్యం, తండ్రి : పెనుబోతు రాములు, నివాసం : ప్లాట్ నెం. 102, 2వ ఫ్లోర్, శ్రీ లక్ష్మీసాయి రెసిడెన్సీ, కనకదుర్గానగర్ రోడ్డు నెం.2, ఆయుష్ హాస్పిటల్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకాలోని డాక్యుమెంట్ నెం. 225/2000 రిజిష్టర్ చేయించిన దాకలా దస్తావేజులు నేను ప్రస్తుతం నివాసం వుంటున్న ఇంటికి పెయింటింగ్స్ వేస్తున్న సందర్భంలో కనిపించకుండా పోయినది. కావున పై నెంబరు గల దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు లేదా క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయ ప్రార్థన.

పెనుబోతు సత్యం,
ఫోన్ : 88973 72966

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT NARASARAOPET, PALNADU DISTRICT ARBITRATION
CLAIM PETITION NO. 25/2019

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Chilakaluripet Branch
Rep by its Senior Manager/G.P.A.Holder
...Disputant.

VERSUS

Veeramallu Hari krishna and others
...Opponents

01.Veeramallu Hari Krishna, S/o Ramesh babu, Hindu, Aged 30 Years, R/o D.no: 43- 120-4, Tilak road, Ajith singh nagar, Vijayawada.
02.Venigalla Avinash chowdary, S/o Sri hari rao, Hindu, Aged 30 Years, R/o D.no:8-3- 641/1, Jaya prakash nagar, Hyderabad.
03.Veeramallu Ramesh babu, S/o Rama rao, Hindu, Aged 57 Years, R/o D.no:43- 120-4, Tilak road, Ajith singh nagar, Vijayawada.
04.Gunji. Nageswara rao, S/o Jakkaraiah, Hindu, Aged 53 Years, R/o D.no:G-363, B colony, Kondapalli, Vijayawada.
...Opponents.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.3,54,715/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on 01-03-2025 at 0/0 District Registrar, Narasaraopet 11.00 A.M. to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, 01-02-2025

DEPUTY REGISTRAR OF CHITS,
Narasarao pet.

గ్రామ పంచాయితీ కార్యాలయము - కంచికచర్ల
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.5/2025 **తేది.19.02.2025.**

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామ పంచాయితీనకు సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది.22-02-2025వ తేది ఉదయం గం.10.00 నుండి మధ్యాహ్నం గం.1.00ల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం గం.3.00 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు స్వీకరించుట లేక తిరస్కరించుటకు ఏవిధమైన కారణం చూపక వాయిదా వేయు అధికారము పంచాయితీ కార్యదర్శివారికి కలదు. వివరములకు కార్యాలయ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	ఐటమ్ వివరము	కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1	2	3	4
1.	గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య నిర్వహణ పనులు నిర్వహించుటకు 60 వ్యక్తులు ఒక సంవత్సర కాలము సప్లయి చేయుటకు	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5,000/-
2.	గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా నిర్వహణ పనులు నిర్వహించుటకు 5 వ్యక్తులు ఒక సంవత్సర కాలము సప్లయి చేయుటకు (నిర్వహణ గ్యాపులు వేయుటకు గుంటలు తవ్వుట మరియు పూడ్చుకొనుట వారే నిర్వహించుకొనవలెను.)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5,000/-
3.	గ్రామ పంచాయితీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనుల నిర్వహణకు ఐ.టి.ఐ. సర్టిఫికెట్ కలిగిన ఒక ఎలక్ట్రీషియన్ ఇరువురు హెల్పర్లు సప్లయి చేయుట.	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5,000/-
4.	గ్రామ పంచాయితీ ఏరియాలోని చెత్త ట్రాక్టర్లకు ఐదుగురు (5) డ్రైవర్లను సప్లయి చేయుట (రవాణా శాఖ వారి లైట్ మోటారు వెహికిల్ లైసెన్సు కలిగియుండవలెను.)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1,000/-
5.	గ్రామము మంచినీటి సరఫరా సామాన్లు మరియు పారిశుధ్య నిర్వహణ సామాన్లు సరఫరా చేయుట.	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-
6.	గ్రామము నందు వివిధ రకములైన పనులకు అవసరమైన పనులకు జెసిబి సప్లయ్ గంట ఒకటికి	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-

గమనిక :- 1) 1 నుండి 4 వరకు గతములో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయితీ ఆర్థిక నిల్వను బట్టి చెల్లింపులు చెల్లించబడును. 3) ఏజన్సీకి ఎటువంటి అడ్వాన్సులు ఇవ్వబడవు.

(సం) శ్రీమతి వేల్పుల సునీత
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కంచికచర్ల.

(సం) వి.బ్రహ్మం
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కంచికచర్ల.

కాలుష్యంపై నిర్లక్ష్యం

కెనాల్ నుండే ఉండడం గమనార్హం. బొగ్గును మండించగా వచ్చిన బూడిదను పైప్‌లైన్ ద్వారా చెరువుకు పంపాల్సి ఉంది. అయితే బూడిదకు ఉన్న డిమాండ్ దష్ట్యా సైలోల వద్ద కింద కార్చి లారీలకు లోడ్‌చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి వేళల్లో హైప్రెజర్ వాటర్ ద్వారా ఆ బూడిదను సెక్యూరిటీ కాలనీలో ఉన్న కాల్వ ద్వారా కూలింగ్ కెనాల్‌లో కలపటం నిత్యకత్యంగా మారింది. ఇప్పటికే చిమ్నీల ద్వారా వెలువడుతున్న బూడిదతో గాలి కలుషితమై కొండపల్లి పట్టణ, ఇబ్రహీంపట్నం మండల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. తాజాగా బూడిద నీటిని కూలింగ్ కెనాల్‌లో కలపడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్‌టిటిపిఎస్ అధికారులు... ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల సూచనలను ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం పట్టించుకోవడంలేదని స్థానికులు చెబుతున్నారు. కాలుష్య సమస్యపై ఎన్‌టిటిపిఎస్‌కు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండడంలేదని వాపోతున్నారు.

స్పందన శూన్యం

గుంజ శ్రీనివాస్, కౌన్సిలర్,
వైసిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి, కొండపల్లి.

గత ఏడాది నాతో పాటు తోటి వైసిపి, టిడిపి కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది బూడిద కాలుష్యం సమస్యను ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజినీరు దృష్టికి తీసుకెళ్లాం. సమస్యను వివరించి పునరావతం కాకుండా చూడాలని కోరాం. అయినా తీసుకున్న చర్యలు శూన్యం. ఇంత జరుగుతున్నా ఈ సమస్యను కలెక్టర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఉన్నతాధికారుల దృష్టికి ఆ శాఖ అధికారులు ఎందుకు తీసుకెళ్లడం లేదో అర్థం కావడంలేదు. అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **రాజబోయిన రాధ** W/o. రాజబోయిన నరసింహారావు, **వయస్సు**: 32సం॥లు,నివాసం: సత్తెనగూడెం, వేమిరెడ్డిపల్లి గ్రామం, విస్సన్నపేట మండలం, యన్.టి.ఆర్. జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : యన్.టి.ఆర్ జిల్లా, విస్సన్నపేట సబుడిలో చేరిన విస్సన్నపేట మండలం, వేమిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ, వేమిరెడ్డిపల్లి రెవిన్యూ తాలూకా ఆర్.యస్.నెం.35-14రు దాఖలా సత్తెనగూడెం గ్రామంలో ఉన్న నాకు గల నీకు దఖలు పర్చిన చ॥గ॥290.4 లుకు 242-77ర్లు గల నివేశ్న స్థలమున్నూ,ఈ స్థలములో ఉన్న డోర్ నెం.3-126రు, అసెస్మెంట్ నెం. 526రు, **డాక్యుమెంట్ నెం:10201/2024** గల చ॥అ॥ 200లు ప్లింత్ ఏరియా గల రేకుల షెడ్డు వగైరాలకు హద్దులు :**తూర్పు**: అ 9లు దారి మరియు రాజబోయిన రవి గారి ఇల్లు, **దక్షిణము** : రాజబోయిన హనుమంతరావు గారి ఇల్లు, **పడమర** : అ 12 లు రోడ్డు, **ఉత్తరము**: రాజబోయిన నాగేశ్వరరావు గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

బ్యాంక్‌లో బంగారం అపహరించిన అధికారి అరెస్టు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బ్యాంకులో ప్రజలు తనఖా పెట్టిన బంగారాన్ని అపహరించిన అసిస్టెంట్ మేనేజర్‌ని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎస్పీ కేసు పూర్వాపరాలను వెల్లడించారు. మచిలీపట్నం కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్‌లో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ గా పని చేస్తున్న గన్నే సోమశేఖర్ బ్రాంచ్‌లో ఖాతా దారులు తనఖా పెట్టిన బంగారు వస్తువులను కంపెనీ యజమాన్యంను మోసం చేసి బంగారు ఆభరణాలను అక్రమంగా తీసుకెళ్ళి విజయవాడలోని వివిధ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలలో, తాను పని చేసే కర్ణాటక బ్యాంకులో తాకట్టుపెట్టి లోన్లు తీసుకొని తన సొంతానికి వాడుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. బ్యాంకు అధికారులు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని, విచారణలో భాగంగా అడిషనల్ ఎస్పీ వి.వి నాయుడు నేతృత్వంలో, బందరు డిఎస్పి సి.హెచ్ రాజా ఆధ్వర్యంలో ఆర్ పేట సిఐ కె. ఏసు బాబు, చిలకలపూడి సిఐ అబ్దుల్ నబీ, సిసిఎస్ సిఐ కె.వి.ఎస్ వరప్రసాద్‌తో మూడు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ విచారణలో మొత్తం కర్ణాటక బ్యాంక్‌లో 3002.8 గ్రాముల బంగారంను దుర్వినియోగం చేసినట్లుగా గుర్తించామన్నారు. దర్యాప్తులో భాగంగా గన్నె సోమశేఖర్‌ను జనవరి 31తేదీన అరెస్టు చేసి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ, కర్ణాటక బ్యాంకు నుండి 2603.2 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంకా కొంత బంగారం రికవరీ చేయవలసి ఉందన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ఆర్. గంగాధరరావు



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆందోళన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థినిలకు అసభ్యకరమైన వాట్సాప్ మెసేజ్‌లు చేస్తున్న మచిలీపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. మచిలీపట్నం ఈడేపల్లి ఆదిత్య డిగ్రీ కళాశాల లో మహిళా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ .ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఆదిత్య కళాశాల ముందు ఆందోళన నిర్వహించి కళాశాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ మహిళా విద్యార్థులను లైంగికంగా వేధింపులకు పాల్పడు తున్నాడని, మహిళా విద్యార్థినీలతో అసభ్యకరంగా వాట్సాఫ్ చాటింగ్ చేస్తున్నాడని విద్యార్థినిలు యాజమాన్యం దష్టికి తీసుకువెళ్లగా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో శ్రీకాకుళం లో ఉన్న ఆదిత్య కళాశాలలో మహిళ విద్యార్థులపై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడగా దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారనే విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థినిలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదిత్య కళాశాలల నిర్వహణను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మచిలీపట్నం కార్యదర్శి ప్రదీప్,జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర ,మచిలీపట్నం మండల కమిటీ ఉపాధ్యక్షులు జసిమ్,మండల కమిటీ సభ్యులు అక్షయ్, విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

దీప్తి, కుమారిలకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ జిల్లాకు మంచి పేరుతో పాటు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి అవార్డు అందుకున్న ముంతాజ్ బేగం, రిపబ్లిక్ డే సందర్భంగా డిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలవద్ద వీణవాదంతో ప్రశంసలు పొందిన అప్పికట్ల దీప్తి, రాజస్థాన్‌లో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన తోట విజయకుమారిలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం కలెక్టరేట్లో శాలువాలు, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు.


మహిళలను అభినందిస్తున్న కలెక్టర్

విద్యార్థునులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దాతల సహకారం మరువలేనిదని ఎంఈఓ-1 జగన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల 110 మంది విద్యార్థినిలకు స్టీల్ ప్లేట్లను బుధవారం అందజేశారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని నాగరాణి, త్రిపిరినేని నవకష్ణ చౌదరి, ముఖసకలవపూడి వారి ఆర్థిక వితరణ తో 10 వేల విలువ గల స్టీల్ భోజనం ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ జి. జగన్మోహనరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు శశికళ నిమ్మగడ్డ, లైన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైవీసీ ప్రసాద్, రిటైర్డ్ లెక్చరర్ నిమ్మగడ్డ కష్ణారావు , పాఠశాల సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


ప్లేట్లు పంపిణీ చేసిన దృశ్యం



గోకులం షెడ్డు బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : ఉపాధి హామి పథకం ద్వారా గ్రామాల్లో నిర్మించుకున్న గోకులం షెడ్డు బిల్లులు చెల్లింపు వేగవంతం చేయాలని ఎంపిడివో డి.సుబ్బారావు తెలిపారు. బుధవారం ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామి పథకం అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సుబ్బారావు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబందించి గుర్తించిన పనులకు అంచనాలు తయారు చేయాలని, శ్రమశక్తి సంఘాలు ఏర్పాటు, నిర్ధారించిన పనుల ద్వారా ఎక్కువ మందికి పని కల్పించాలన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి ఉపాధిహామి పనుల్లో ఘంటసాల మండలాన్ని ముందంజలో ఉంచాలన్నారు. గోకులం షెడ్ల బిల్లులు త్వరగా చెల్లించేలా చూడాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఏపీవో రాజ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూపై ఆందోళన వద్దు : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో బుధవారం సాయంత్రం బర్డ్ ఫ్లూ పై అవగాహనా సదస్సును రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్, జాతీయ కోడి గుడ్ల సమన్వయ సంఘం, జిల్లా లేయర్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వైద్య శాఖాధికారిణి శర్మిష్ఠ, ఆర్డిఓ. స్వాతి లు మాట్లాడుతూ మాంసాహారం తీసుకునే వారిపై బర్డ్ ఫ్లూ ప్రభావం చూపాయని అన్నారు. మనుషులలో బర్డ్ ఫ్లూ వైరస్ ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం లేదన్నారు. పూర్తి స్థాయిలో ఉడికించిన ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. అనుమానం లేకుండా చికెన్, కోడి గుడ్లు తినవచ్చునన్నారు. జిల్లా పశు సంవర్థక అధికారి చిన నరసింహులు మాట్లాడుతూ గత పదిహేను రోజుల నుండి రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ పై వస్తున్న దుష్ప్రచారాలను తప్పు పట్టారు. జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ల ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క బర్డ్ ఫ్లూ కేసు నమోదు కాలేదన్నారు. పక్క జిల్లాల నుంచి కోళ్ళు తరలిరాకుండా సరిహద్దుల్లో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో కోడి మాంసం, గుడ్లు తినకూడదంటూ వస్తున్న వదంతులు నమ్మ వద్దన్నారు చూడలా. గతంలో వలె మనిషికి అత్యంత బలవర్థకమైన ఆహారంగా చికెన్, గుడ్లు తినాలని సూచించారు. పౌల్ట్రీ ఫారాల వద్ద అలాగే చికెన్ షాపుల వద్ద పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ మరణాలు లేవని స్పష్టం చేశారు. అనంతరం సమావేశానికి వచ్చిన వారితో కలిసి అధికారులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉడికించిన గుడ్లు, ఉడికించిన చికెన్ తిని ప్రజల్లో ఉన్న అపోహలను తిప్పికొట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్, అమ్మే కోళ్ల అసోసియేషన్ అధ్యక్షులు వి.బాలకష్ణ, శ్రీనివాస హేచరీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోమిరెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎస్ ప్రసాద్, సీనియర్ పౌల్ట్రీ ఫార్మర్ మాలెంపాటి కాంచనరావు, ప్రముఖ రైతులు గుత్తికొండ కోటేశ్వరరావు, నాదెళ్ల ప్రణీత్ పశుసంవర్ధక శాఖ అధికారులు, పౌల్ట్రీ ఫారాల రైతులు పాల్గొన్నారు.



గ్యాస్ పైప్ లైన్‌కు లీకేజీ : తప్పిన ప్రమాదం



ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాల సమీపంలో మెగా గ్యాస్ పైప్ లైన్ పగిలి గ్యాస్ పెద్ద శబ్దంతో లీక్ అవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బుధవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రైనేజీ పనుల్లో భాగంగా ఆసుపత్రి వద్ద జెసిబితో తవ్వకాలు జరుపుతుండగా ఆ ప్రాంతంలో పైపులైను పగిలి పోవడంతో ఒకసారిగా గ్యాస్ లీక్ అవడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీనితో పంచాయతీ సిబ్బంది వెంటనే మెగా గ్యాస్ కంపెనీ ప్రతినిధులకు సమాచారం అందించగా వారు ఆసుపత్రి వైపు వచ్చే పైపులైను గ్యాస్ నిలుపుదల చేశారు. అనంతరం ఆ ప్రాంతానికి చేరుకొని మరమ్మతులు చేశారు.

నేడు విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సును గురువారం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ జి.వి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం డి.వి.ఎస్ కాంప్లెక్స్ లోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 నిముషాల నుండి మధ్యాహ్నం 1.30లకు వరకు జరిగే ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎస్.విక్టర్ ఇమ్మానుయేలు పాల్గొంటారన్నారు. వినియోగదారులు దీర్ఘకాలిక సమస్యలను సదస్సు దృష్టికి తీసుకువచ్చి వాటిపై పరిష్కారం పొందవచ్చని తెలిపారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన పోలవరపు రాము (36) లివరుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం చనిపోయాడు. బుధవారం మల్లవోలులో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలు నిమిత్తం మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ 5000 రూపాయలు ఆర్థిక సాయంగ్ అందజేసింది.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ముద్దినేని వెంకటేశ్వరరావు, పోలవరపు వీరబాబు, సూరిబాబు తదితర హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



శ్మశానం రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని మల్లంపల్లి పంచాయతీ శివారు బొళ్ళ పాడు శ్మశానం రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బెల్లంకొండ అమలేశ్వరరావు బుధ వారం పరిశీలించారు. మండలం పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 2.50 లక్షలతో అభివద్ధి పనులు చేపట్టారు. స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు పనులు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బుట్టల వేటను నిషేధించండి

ప్రజాశక్తి- నాగాయలంక : మండలంలో ఎదురు మొండి దీవులలో వేటపై జీవిస్తున్న మత్స్యకారులు బుట్టల వేట నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. బుట్టల వేటల వలన వేటపై ఆధారపడి జీవించే మత్స్యకారులు బతుకులు విచ్ఛిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుట్టల వేటలో విష పదార్థం ఉండటం వల్ల మత్స్య సంపద చచ్చిపోవడం వల్ల మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిరుతుందని ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం వేట నిషేధించిన క్రమంలో ప్రస్తుతం కొంతమంది స్వార్ధపరుల అధికారుల అండతో మళ్లీ వేట కొనసాగిస్తున్నారని వివరించారు. ఈ వేట వలన జీవనం కోల్పోతున్న మత్స్యకారులను కాపాడాలని కోరుతున్నారు.

లక్ష్మణరావు గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల మనుగడ కొనసాగాలన్నా, విద్యార్థుల, ఉపాధ్యాయుల భవిష్యత్తును ప్రభుత్వం దెబ్బతీయకుండా ఉండాలన్నా ఈనెల 27న జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యుటిఎఫ్ జిల్లా నాయకులు పసుపులేటి శీనయ్య అన్నారు. బుధవారం తిరువూరు పట్టణంలోని వివిధ ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలో లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాల నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత మూడు దఫాలుగా శాసనమండలి సభ్యులుగా కొనసాగుతున్న లక్ష్మణరావు ఏ విధమైన అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, అటువంటి ఆరోపణలు కూడా నేటి వరకు లేవని శీనయ్య తెలిపారు. నియమ నిబద్ధతతో అన్ని వర్గాల ప్రజా సమస్యల కోసం లక్ష్మణరావు పనిచేస్తున్నారన్నారు. విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, నిరుద్యోగ, రైతు తదితర వర్గాల సమస్యల కో సం అనునిత్యం పనిచేసే వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలికి తిరిగి పంపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అఖిలభారత న్యాయవాదుల సంఘం జిల్లా నాయకులు ఎం.నాగేంద్రప్రసాద్, ప్రజాసం ఘాల నాయకులు బి.వెంకటేశ్వరరావు, కడిమి పాపారావు పాకాల రామకృష్ణ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపక కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ కార్మికులు, మహిళ ప్రజాసంఘాల బలపరిచిన ఉద్యమ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును బ్యాలెట్ నెంబర్ 23 పేరు ఎదురుగా (1) మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కొండపల్లి 8, 9 వార్డుల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్.కె భాషా, సిఐటియి ఉపాధ్యక్షులు ఈ కొండలరావు, ఎన్.బాబ్జి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని బరుసుపాడు బలుసుపాడు అన్నవరం బూదవాడ, జయంతిపురం, ధర్మవరపాడు తండా, వేదాద్రి, పోచంపల్లి, చిల్లకల్లు గ్రామాల్లో గ్రామ సచివాలయాలు ఎమ్మెల్సీ ఓటర్లకు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు కెఎస్ లక్ష్మణరావుకు వేయాలని అభ్యర్థించారు. ప్రజాసంఘాల నాయకులు కోటా రవికుమార్, షేక్ గౌస్ మియా, దంతాల వెంకటేశ్వర్లు, జె.వెంకటరావు, దీప్లా నాయక్, పాల్గొన్నారు.


జగ్గయ్యపేటలో ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు


ఇబ్రహీంపట్నంలో...

'యోగి వేమన' విసిగా ప్రకాష్‌బాబు నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వం కడప యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా జగ్గయ్యపేటకు చెందిన జీవశాస్త్ర పరిశోధకులు ఆచార్య పనితి ప్రకాష్ బాబు నియామకం పట్ల ఎస్‌జిఎస్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు మేజర్ ఎస్వీవీ సత్యనారాయణ, కె.సత్యనారాయణ, డాక్టర్ జీడివి ప్రసాద్, షేక్ అబ్బాస్ అలీ తదితరులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేటకు చెందిన ప్రకాష్ బాబు ఉపాధ్యాయ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్య ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ పట్టణంలోని గెంటెల శకుంతల కళాశాలలో జీవశాస్త్రాన్ని ఎన్నుకొని, ఉన్నత విద్యను గుంటూరు, విశాఖ పట్నం విశ్వవిద్యాలయాల్లో అభ్యసించి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతిలో సిహెచ్‌డి పరిశోధన పట్టాన్ని అందుకొన్నారన్నారు.

విలేకరిపై దాడి అంటే పత్రికా స్వేచ్ఛపై దాడే

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రజాశక్తి పత్రిక విలేకరిపై జరిగే దాడిని పత్రికా స్వేచ్ఛపై జరిగే దాడిగానే పరిగణించాలని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి పత్రిక విలేకరిపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఇటువంటి సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తాయని ప్రజాస్వామ్య విలువలకు, పత్రిక స్వేచ్ఛకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

జగన్ భద్రతపై ప్రభుత్వ తీరు దారుణం

వైసిపి నేత, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మిర్చి రైతులను కలిసేందుకు గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి భద్రత విషయంలో ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై వైసిపి సీనియర్ నేత, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో షేక్ గౌస్ మొహి ద్దీన్ మాట్లాడుతూ ఒక పక్కకనీస గిట్టుబాటు ధర లభించక అల్లాడుతున్న రైతులను పట్టించుకోక ప్రభుత్వం వారి ఉసురు పోసుకుంటుం దన్నారు. రైతుల విషయంలో దున్నపోతు మీద వానపడ్డ చందంగా వ్యవహరించిన ప్రభుత్వం, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌కు ఉత్తరం రాయడం, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ప్రభుత్వానికి ముళ్ళు కర్రతో పొడిచిన చందంగా ఉందని గౌస్ మొహిద్దీన్ అన్నారు.



వికలాంగులకు భవనం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వికలాంగులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని వారికి స్థలం కేటాయించి, భవనం ఏర్పాటు చేయాలని వికలాంగుల నియోజకవర్గ అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్‌కు వినతిపత్రం అందేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర మాట్లాడుతూ వికలాంగులు మచిలీపట్నం వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే వారికి కావలసిన కర్రలు, మూడు చక్రాల బండ్లు, వీల్ చైర్లు, సేవిటి మిషన్లు, ఆర్టిఫిషియల్ లింట్ పలు రకరకాల అవసరాల కోసం ఎంతగానో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం జరిగే సదరన్ క్యాంపులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ హరీష్‌కు వికలాంగులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నియోజకవర్గ సెక్రటరీ జయలక్ష్మి, సింగం వీర్రాజు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో సర్వేపై జిల్లా వైద్యాధికారి ఆరా

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్‌సిడి – సిడి సర్వే నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహసిని కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వివిధ సేవలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సిడి) కట్టడిలో భాగంగా సార్వత్రిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఎఎన్‌ఎం, ఆశా, వైద్యాధికారులు సమన్వయంతో ఎన్‌సీడీ– సీడీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏఎన్‌ఎంలు ఇంటింటికీ తిరిగి త్వరగా సర్వే పూర్తి చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో రక్తపోటు, మధుమేహం, సస్పెక్టెడ్ కేసులను గుర్తించి పరీక్షలు చేయాలన్నారు. కంచికచర్ల 2 సచివాలయం పరిధిలో సంచార చికిత్స కార్యక్రమం పరిశీలించారు. అనంతరం కంచికచర్ల వసంత కాలనీలో ఎన్సిడిసిడి సర్వే పరిశీలించి సర్వే నాణ్యతా ప్రమాణాలుతో నిర్వహిస్తూ లక్ష్య సాధన దిశగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ కె. మధురిమ, డాక్టర్ పి. స్నేహ, హెల్త్ సూపర్వైజర్ జివి.రాఘవేంద్ర రావు, బి.సౌరీలమ్మ, ఏ.ఎన్.ఎం లు, సి.హెచ్.ఓలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మహిళతో మాట్లాడుతున్న డాక్టర్ సుహాసిని

మెడికల్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం స్థానిక మెడికల్ దుకాణాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి స్థానిక దుకాణంలో ప్రస్తుతం ఉన్న మందుల గడువు కాలాన్ని, ఇతర మందులకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మందుల గడువు కాలం సరిగానే ఉందని వాటికి సంబంధించిన పత్రాలు కొన్ని సరిగా లేవని ఈ ధ్రువీకరణను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని సరైన పత్రాలు చూపించని పట్ల చర్యలు తీసుకోబడునని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్ తెలిపారని తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని వ్యాపారస్తులందరూ సరైన పత్రాలతో సక్రమమైన వ్యాపారాలు జరగాలని అలా కాకుండా ఎటువంటి అవకతవకలు ఉన్న సహించేది లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి హెచ్చరించారు.



ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించి, ప్రమాద కారకాల నుండి దూరంగా ఉండాలని నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కష్ణ కుమారి పేర్కొన్నారు. నందిగామ పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం వార్డ్ హెల్త్ సెక్రటరీలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నందిగామ పట్టణంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఇంటింటికి జరుగుతున్న క్యాన్సర్ పరీక్షలు వాటి వివరాలను మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్ పై అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. ముందస్తుగా పరీక్షలు చేపించుకుంటే కేన్సర్ నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మీ ఇంటి వద్దనే పరీక్ష చేయడానికి వచ్చిన మీ ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి కేన్సర్ మహర్మారని తరిమికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నందిగామలో వార్డ్ హెల్త్ సెక్రటరీలతో సమీక్ష చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి

సంసోను కుటుంబానికి న్యాయం చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - మైలవరం : చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే ఆ చట్టాన్ని ఉల్లంఘించి అమాయకులపై థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తున్నారని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గుండి మెడ క్రాంతి కుమార్ అన్నారు. ఇటీవల మురుసుమల్లి శివారు ములకలపెంటలో ఒక హత్యకు సంబంధించి విచారణ పేరుతో ముర్సుమెల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు వడ్లపూడి సంసోను పై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించటంతో తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. అస్వస్థకు గురైన సంసోను, ఆయన కుటుంబాన్ని బుధవారం మురుసుమల్లి గ్రామానికి వెళ్లి కెవిపిఎస్ నాయకులు ఇతర ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు కుల వివక్ష చూపిస్తున్నారని అందుకు నిదర్శనం దళితుడైన సంసోను అని, సంసోను పోలీసులు తీవ్రంగా కొట్టడం హేయమైన చర్య అని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా సంసోను తీసుకొచ్చి చిత్రహింసలకు గురి చేయటం తగదని సంబంధిత అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జరిగి పదిరోజులు దాటుతున్న పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అనుమానాస్పదంగా ఉందని అన్నారు. సంసోను కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, సంసోను కుటుంబానికి అండగా నిలవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కుటుంబరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద వెంకటేశ్వరరావు, కోట డానియల్ తదితరులు పాల్గొన్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో

పేకాట జోరు



- పామాయిల్ తోటలు, కాల్వ గట్లే అడ్డా
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు



ప్రజాశక్తి-గన్నవరం : హలో శివ నేను రాజుని.. నెంబర్ వన్ (పేకాట కోడ్) ఎక్కడ...క్యాష్ రెడీగా ఉంది. మన పాయింట్ కు వచ్చేసేయ్.. ఇది పేకాట నిర్వాహకులకు , ఆటగాళ్ళకు కు మధ్య సంభాషణ. యువకులు పేకాటకు బానిసలై రహస్యంగా తోటల్లోకి రాత్రిళ్ళు ఆడుతున్నారు. పోలీసులు దాడులు చేసినా ఆగడం లేదు. పేకాట ఆర్గనైజర్లు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. దారి పొడవునా మనుషులను కాపలా పెడుతున్నారు. పోలీస్ కానిస్టేబుళ్లతో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నట్లుగా చెప్పున్నారు. పోలీసులు ఎవరూ రారు ధైర్యంగా వచ్చేయండి అని నిర్వహకులు ఫోన్లో చెప్పడం గమనార్హం. గత 10 రోజుల్లో 20 లక్షల రూపాయలు జూదరుల నుండి చేతులు మారినట్లుగా తెలుస్తోంది. గన్నవరం మండలంలోని మామిడి పామాయిల్ తోటలున్న ప్రాంతాల్లో పేకాట రాయుళ్ళు రెచ్చిపోతున్నారు. పెద్ద ఆవుటపల్లి, తెంపల్లి తోటలు, కాలవ గట్లు కూడలిని అడ్డాగా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్నారు. ప్రభుత్వం మారినా కొద్ది రోజులుగా గుట్టుచప్పుడు కాకుండా రాత్రుళ్ళు పేకాట ఆడేస్తున్నారు. ఆత్కూర్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారని చెప్పున్నారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న పరిసరాల్లో నిత్యం యధేచ్ఛగా ఆటాడుతున్నారు. విజయవాడ, జంక్షన్ పరిసర ప్రాంతాల నుంచి జూదరులు ఇక్కడకు రావడం జరుగుతుంది. లక్షల్లో సొమ్ము తెస్తున్నారనే సమాచారం ఉంది. చీకటి పడిందంటే ద్విచక్ర వాహనా లపై పలువురు యువత చక్కర్లు కొడుతూ కనిపిస్తు న్నారు. యువకులు పేకాటకు బానిస కావడంతో తల్లిదం డ్రులు వేదన అంతా ఇంతా కాదని చెబుతున్నారు. గతంలో ఆటను పోలీసులు బట్టబయలు చేయడంతో ఎటువంటి అనుమానం రాకుండా, ఖాకీలకు చిక్కకుండా ద్విచక్ర వాహనాలల్లో తోటల్లోకి వెళుతున్నారు. ఆట జరిగే ప్రాంతానికి ముందు నాలుగైచోట్ల రోడ్లమీద యువకులను కాపలా పెడుతున్నారు నిర్వాహకులు. ఎవరైనా పోలీసులు అటుగా వెళితే ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో జూదరులు పారిపోతున్నారు.

ప్రత్యేక నిఘా అవసరం

ఆత్కూర్ స్టేషన్ పరిధిలో కొద్దిరోజులుగా రహస్యంగా జూదం సాగుతోంది. ఎక్కడ ఏమి జరిగినా పోలీసులకు తెలియని దుస్థితి నెలకొంది. ఒకవేళ సమాచారం తెలుసుకొని పోలీసులు వెళ్లిన జూదరులు పలాయనం చిత్తగిస్తున్నారట. ఎందుకంటే ముందుగానే వారికి సమాచారం వెళ్లిపోతుంది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన తోటల పరిసరాల్లో ప్రత్యేక నిఘాతో పరిస్థితిని చక్కదిద్దాలని జనాలు కోరుతున్నారు.



బీచ్‌లో వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా సముద్ర తీరంలో పరిశుభ్రతను బాధ్యతగా చేపట్టిన దక్షిణ కొరియా కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థ ఏఎస్ఈజెడ్ కషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉదయం సంస్థ ప్రతినిధులు వాలంటీర్లతో కలిసి మంగినపూడి బీచ్ తీరంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. సముద్ర తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఏరి శుభ్రం చేశారు. ఈ నేపథ్యంలో సంస్థ ప్రతినిధులు సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ను కలిసి సంస్థ లక్ష్యాలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా నదులు, సముద్ర తీరాలలో కాలుష్య రహితానికి సంస్థ చేస్తున్న కషిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.పర్యాటకశాఖ జిల్లా అధికారి జి.రామలక్ష్మణరావు, సంస్థ ప్రతినిధులు విలియం, ప్రేమ్ కుమార్, దక్షిణ కొరియా విశ్వవిద్యాలయ విద్యార్థులు తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.



వీరమ్మతిరునాళ్లలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరునాళ్లలో భక్తుల రద్దీ పెరుగుతుంది. ఈనెల 8న ప్రారంభమైన తిరునాళ్ల మరో 4రోజుల్లో ముగియ నుండగా అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు పలు ప్రాంతాలనుంచి తరలివస్తున్నారు. తిరునాళ్లలో 12వ రోజైన బుధవారం వేకువ జామునుంచి రాత్రివరకు ఆలయంవద్ద భక్తుల రద్దీగా కన్పించింది. పెద్దయెతున తరలివచ్చిన భక్తులు పాలపొంగళ్ళతో క్యూలైన్లలో నిలుచుని అమ్మవారిని దర్శించి మొక్కు తీర్చుకున్నారు. మండే ఎండను సైతం లెక్క చేయక ఆలయం చుట్టూ ప్రదక్షిణ చే సి దర్శనానికి వెళుతున్నారు. పొటేళ్లతో సంద డిగా వచ్చి ఆలయం వద్ద మొక్కుబడి తీర్చుకున్నారు.

తడి,పొడి చెత్తపై అవగాహన అవసరం



సంపద కేంద్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో బుధవారం ఉదయం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శానిటేషన్ సిబ్బందికి అందించాలన్నారు. పొడి తడి చెత్తలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. రహదారులు, డ్రైన్లలో చెత్తను వేయకుండా ప్రత్యేక డస్ట్ బిన్ లలో వేసి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్..బల్లిపర్రు గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కంపోస్ట్ ఎరువుగా తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించి కంపోస్ట్ ఎరువుగా మార్చాలన్నారు. అన్ని సంపద కేంద్రాలు వాడుకలో ఉండాలన్నారు. తడి పొడి చెత్తలను వేరుచేసి తడి చెత్తను ఎరువుగా మార్చి విక్రయించడం ద్వారా గ్రామపంచాయతీకి అదనపు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ అన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** పారిశుద్ధ్య నిర్వహణ, షెడ్ల నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు ఆవశ్యకతను తెలియజేస్తూ మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి టి విజయ సారధి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికి పరిశుద్ధ కార్మికులు నిత్యం తడి, పొడి చెత్తను సక్రమంగా సేకరించాలని సూచించారు. అదేవిధంగా సేకరించిన చెత్త ద్వారా సంపదను తయారు చేసే పనిని అధికారులు నిర్వహించాలని కోరారు. వైద్య శాఖ అధికారులు వ్యవసాయ అధికారి సునీల్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ, వెటర్నరీ వైద్యులు, పంచాయితీ కార్యదర్శులు ఏ జె ఎల్ నరసిం హారావు, ఎలీషా రావు, జయలక్ష్మి, విజయ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఎంఓ మహంకాళి రావు, ఏపీవో, వెలుగు సిబ్బందితో అవగాహన సదస్సు ను నిర్వహించారు.



సమీక్షలో మాట్లాడుతున్న అధికారులు

బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-మోపిదేవి : శివరాత్రి మహెూత్సవం సందర్భంగా పెదకళ్ళేపల్లిలో జరిగే బ్రహ్మోత్సవాలు నిర్వహణపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు సమక్షంలో జరిగిన ఈ సమా వేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మహాశివరాత్రికి మూడు రోజులు పెదకళ్లేపల్లి గ్రామంలో వైన్ షాపును మూసివేయాలని ఆర్డిఓ ఆదేశించారు. అలాగే కష్ణా నది వద్ద ఘాట్లు, రేపు వద్ద బారికేట్లు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, మెడికల్ క్యాంపు, రహదారి మరమ్మతులు చేయటం, పంచాయతీ ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రత చేపట్టాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల దష్ట్యా ఘంటసాలలోని మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవో స్వాతి బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలపై ఆమె ఆరా తీశారు. మండలంలో ఎమ్మెల్సీ ఓట్లు ఎన్ని ఉన్నాయనే విషయమై అధికార లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. మ్యూటేషన్ ఫైల్స్ పరిశీలించి, తిరస్కరించిన ఫైళ్ల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.విజయప్రసాద్, డిటి కనకదుర్గ, ఆర్ఐ శ్రీనివాస్, రీ సర్వే డిటి పి.శ్రీనివాసరావు. పిడిఎస్ డిటి శ్రీనివాసరావు, ఎంఈవో-2 ఎం.డి.మోమిన్, హెచ్‌ఎం శ్రీరంగవల్లి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సౌకర్యాల గురించి తాసిల్దార్, ఎంఈఓతో మాట్లాడుతున్న ఆర్డీవో

6వ రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : డిపో పరిధిలో జరిగిన అక్రమ చార్ట్ కౌన్సిలింగ్కు నిరసనగా నేషనల్ మజ్దూర్ యూ నిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు చేస్తున్న రిలే దీక్ష బుధవారం 6వ రోజుకు చేరుకుంది. అసోసియేషన్ డిపో అధ్యక్షుడు కేఎస్ రావు దీక్షను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ నిబంధలనకు విరుద్ధంగా ఇస్టానుసారంగా చార్ట్ కౌన్సిలింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్యాలయ సర్క్యులర్కు విరు ద్ధంగా జరిపిన చార్ట్ కౌన్సిలింగ్ రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాలని, నిబంధన లు విస్మరించి కౌన్సిలింగ్ జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్త చేశారు. చార్జ్ కౌన్సిలింగ్ రద్దుచేసేవరకు ఆందోళన ఆపేదిలేదని స్పష్టం చేశారు. పీఎన్వీ వాసు, కేవీ రత్నం దీక్షలో కూర్చోగా అసియేషన్ అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ రాము, ఆర్గనై జింగ్ సెక్రటరీ టీవీఆర్ ప్రసాద్, పాండవులు, వైస్ చైర్మన్ పిచ్చయ్య, కమిటీ సభ్యుడు ఎల్ఎస్ రావు, రంగమ్మ, పార్వతి, శ్రీలత తదితరులు పాల్గొని మద్దతు పలికారు.





ముఖ్యమంత్రి వెళ్లిన ప్రత్యేక విమానం

ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-గన్నవరం : అమరావతిలోని వెలగపూడి నుండి హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి బుధవారం సీఎం చంద్రబాబు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. చంద్రబాబుకు అధికారులు వీడ్కోలు పలికారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు

'శ్రీ వాహిణి'లో విద్యార్థుల పర్యటన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి ఇంజనీరింగ్ కళాశాలలో స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఆర్.నాగేంద్రబాబు మాట్లాడుతూ పర్యటనలో భాగంగా విద్యార్థులు కళాశాలలో ఉన్న వివిధ ప్రయోగశాలను దర్శించి ఎలక్ట్రానిక్ కంపోనెంట్స్, ఎలక్ట్రానిక్స్ మేషిన్స్ నేర్చుకున్నట్లు తెలిపారు. టెక్నాలజీ ఏవిధంగా అభివృద్ధి చెందుతుందో కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు విపులంగా విశదీకరించారని తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా పెంపొందించుకోవాలో ఈ క్షేత్రస్థాయి పర్యటన ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కిరణ్ కుమార్, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఆర్.శ్రీదేవి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



జడ్జి మోతిలాల్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

జడ్జి మోతిలాల్‌కు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మోతీలాల్ నాయక్ ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆయన ఉద్యోగోన్నతి పొంది కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ వీడ్కోలు సభ ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు. నాయక్ భవిష్యత్తులో మరెన్నో ఉదోగోన్నతులు పొందాలని అసోసియేషన్ అధ్యక్షులు వాకధాని లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ షేక్ బడే మియా, న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఫోక్సో కేసులో ముద్దాయికి శిక్ష విధిస్తే ఆ ముద్దాయి న్యాయమూర్తిపై బూటు విసిరేయడం చాలా వివాదకరమని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర రావు అన్నారు. గురువారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట న్యాయస్థానం ఎదుట విధులకు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా జిల్లా నా స్థానంలో ఫోక్సో కేసు కింద ముద్దాయికి న్యాయమూర్తి శిక్ష విధించిన నేపథ్యంలో ఈ ఘటన జరిగిందంన్నారు. న్యాయవాదిపై దాడులు జరుగుతూ ఉండటం వలన ప్రోడక్ట్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు న్యాయవాద వృత్తికి వివాదకరంగా భయానక పరిస్థితి నెలకొందని స్పందించి ప్రొడక్ట్ ఆక్టివ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం శుక్రవారం కూడా చేయనున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు సామినేని వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య, బసవరాజు, జోనబోయిన శ్రీనివాసరావు, కిషోర్, ఆర్ వి ఎల్ ప్రసాద్ ఆంజనేయులు, దామాల సంతోష్, జూనియర్ న్యాయవాదులు దాసరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత భార్గవ్‌కు సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకువస్తామని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్ ఆంధ్ర ప్రదేశ్ విభాగం రాష్ట్ర చైర్మన్ వల్లూరు భార్గవ్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగం రాష్ట్ర చైర్మన్‌గా నియమితులై తొలిసారిగా నందిగామ విచ్చేసిన సందర్భంగా బుధవారం నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వల్లూరు భార్గవ్‌ను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు పలువురు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో వల్లూరు భార్గవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రథసారథి రాహుల్ గాంధీ, పిసిసి చీఫ్ షర్మిలరెడ్డి నాయకత్వంలో తామంతా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు బొర్రా కిరణ్, విజయవాడ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు , పీసీసీ ఉపాధ్యక్షులు గురునాథం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు సామాన్య మధ్యతరగతి ప్రజలపై పెని భారం పడుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు బిజెపి నాయకులు దాసోహం అవుతున్నారని లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు సబ్సిడీలు ఇస్తూ సామాన్య ప్రజలపై పన్నులు భారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. బొర్రా కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ విజయవాడ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, పీసీసీ ఉపాధ్యక్షులు గురునాథం, మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు, నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంద వజ్రయ్య, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భార్గవ్

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రతీ ఒక్కరూ చత్రపతి శివాజీ నీ ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి అన్నారు. చత్రపతి శివాజీ జయంతి వేడుకలను భవానీపురంలోని ఎన్డీయే కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్డీయే కూటమి నేతలతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ,హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, మరాఠా సామ్రాజ్య స్థాపనకు కషిచేసిన యోధుడు చత్రపతి శివాజీ నీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్డీయే కూటమి నేతలతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నేతలు పొట్టి శ్రీహరి, డాక్టర్ హనుమంతరావు, వేంపలి గౌరీ శంకర్, రాజు సోలంకి, బండి కాళీ, పిళ్లా కళ్యాణ్, విశాల్ జైన్, పివి చిన సుబ్బయ్య, దుర్వేసుల హుస్సేన్, దొడ్ల రాజ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'వికసిత్ పంచాయత్' భాగంగా జగ్గయ్యపేట మండలం నుంచి పంచాయతీ ఛాంపియన్స్‌గా శిక్షణ పొందిన 8 మంది బుధవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ ఎన్ఐఆర్‌డిపిఆర్‌లో గ్రామ పంచాయతీలను సమగ్రంగా ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై ఫిబ్రవరి 10 తేదీ నుండి 16వ తేదీ వరకు శిక్షణ పొందిన అనేక విషయాల గురించి పంచాయతీ ఛాంపియన్స్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు వివరించారు. ఎన్ఐఆర్ డిపిఆర్‌లో నిర్వహించే ప్రొగ్రామ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం యువకుల్ని భాగస్వాములు చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. సమగ్ర గ్రామాభివృద్ధికి పంచాయతీ ఛాంపియన్స్ క్రియాశీలకంగా పని చేయాలన్నారు. పంచాయతీ ఛాంపియన్స్‌కి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. జగ్గయ్యపేట రూరల్ మండలం నుంచి పంచాయతీ ఛాంపియన్స్‌గా శిక్షణ పొందిన పేరం రమేష్, దోరేపల్లి బాల గోపి, బాణావత్ సతీష్ నాయక్, పిల్లి చిట్టిబాబు, కొరివి సైదులు, షేక్ నాగులు, కాకనబోయిన క్రాంతి కుమార్, తీగల రాజేష్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌ను కలిశారు.



ఎంఎల్‌ఎ రాజగోపాల్‌ను కలిసిన పంచాయతీ చాంప్స్

ప్రకృతి వ్యవసాయంపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్ కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా మూడు రోజులు పాటు హరిజన (ఎస్సీ) రైతులకు ప్రకృతి వ్యవసాయంలో రైతులు, యువతకు శిక్షణ కార్యక్రమం మూడోరోజు బుధవారం ముగిసింది. దీంట్లో భాగంగా రెండోరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను చూడటానికి ఘంటశాల కిసాన్ మేళా 2025 ఎక్స్‌పోజర్ సందర్శన కూడా నిర్వహించబడింది. మూడోరోజు వివిధ బయో ఇన్‌పుట్‌ల తయారీని, మొక్కల సంరక్షణ పద్ధతులను వివరించారు. తరువాత పశువుల నిర్వహణ గురించి కూడా వివరించారు. చివరగా మూడు రోజులు విజయవంతంగా పూర్తి చేసిన రైతులు, యువతకు సర్టిఫికెట్లు, వారి జీవనోపాధి మెరుగుదలకు ఇతర ఇన్‌పుట్‌లతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. అచ్యుతరాజుతో పాటు శిక్షణ అధికారి, శాస్త్రవేత్త డాక్టర్. పి.ఎన్.శివప్రసాద్ (సేద్య విభాగం), డా.ఎన్.రాజశేఖర్, డా.ఐ.వెంకట్ రెడ్డి, డా.టి.జస్వంత్ రెడ్డి, డా.ఆర్.ప్రభావతి, ఇతర కెవికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



శిక్షణ ముగించుకున్న రైతులకు, యువతీయువకులు



రోడ్డుపై పడిపోయిన
చెరుకును తొలగిస్తున్న దృశ్యం

జాతీయ రహదారిపై చెరుకు లోడు లారీ బోల్తా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వెస్ట్ ఇబ్రహీంపట్నం వద్ద విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై రాత్రి రెండు గంటల సమయంలో పడిపోయిన చెరుకు లోడు లారీని సిబ్బందితో కలిసి తొలగించి ట్రాఫిక్ ను ట్రాఫిక్ ఎస్ఐ బి.లక్ష్మణ రావు క్లియర్ చేశారు. వెస్ట్ ఇబ్రహీంపట్నం వద్ద జాతీయ రహదారిపై నందిగామ నుండి ఉయ్యూరు చెరుకు ఫ్యాక్టరీకి చెరుకు లోడుతో వెళ్తున్న లారీ జాతీయ రహదారిపై పడిపోయింది. దీంతో కొంతమేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో తక్షణమే సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ బి.లక్ష్మణరావు అక్కడికి చేరుకొని సిబ్బందితో కలిసి వాహనాలు వెళ్ళేలా కొంతమేర ఆ చెరుకును తొలగించి ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు.

కంచికచర్లలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - కంచికచర్ల :

కంచికచర్ల మండలంలో కంచికచర్ల, పరిటాల గ్రామగ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు. రైతులకు పంట నమోదు అవశ్యకత, సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయటం గురించి వివరించారు. రైతు సంఖ్య నమోదుకు 25 ఫిబ్రవరి నాటికి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికరి కె.విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, హనేష్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి జగ్గయ్యపేట:

పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ బుధవారం వైభవంగా నిర్వహించారు. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి శంకుస్థాపనలో ఆగమ శాస్త్ర ప్రకారం నవధాన్యాలు, పసుపు, కుంకుమలతో విశేష పూజలలో పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహ శాస్త్రి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన జగ్గయ్యపేటలో పట్టణానికి విచ్చేసేవారికి ఛత్రపతి శివాజీ విగ్రహం దర్శించేలా ఏర్పాటుకు భూమి పూజ చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను వేరువేరుగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు మద్దతుగా ప్రచారం


ఘంటసాల మండలంలో...

ప్రజాశక్తి-ఉంగుటూరు : కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలికి ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని తేలప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను రైతు సంఘం నాయకులు కలిసి ప్రచారం నిర్వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి మాగంటి సాంబశివరావు, సంఘం నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి, పెట్ల కామేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : కేఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మోపిదేవి మండలం పెదకల్లేపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం ప్రజాసంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. మోపిదేవి మండల సిపిఎం కమిటీ సభ్యులు బెజవాడ నాగేశ్వరావు మరిదు, సురేష్ బాబు, డివైఎఫ్ఐ నుంచి మద్దాల వెంకటేశ్వరావు, కొమ్ము జయ, మండల సిఐటియు కార్యదర్శి చిరివెళ్ళ రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు పులివర్తి నాగమల్లేశ్వరరావు, బెజవాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : విజ్ఞానవంతులు ఆలోచన చేసి ప్రతి ఒక్కరు లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి అభ్యర్థించారు. ప్రజా సంఘాల నాయకులు, సిఐటియు ఈడుపుగంటి డేవిడ్రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జుజ్జువ రపు ఏసోబు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వల్లూరు బాలరాజు, కే కొండలు బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : కెఎస్ లక్ష్మణరావుకు ప్రథమ ఓటు వేసి గెలిపించాలని కౌలు రైతుల సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతుల తరపున అనేక పోరాటాల్లో లక్ష్మణరావు పాల్గొనారని, కౌలు రైతుల రక్షణ చట్టాన్ని గత ప్రభుత్వం రద్దుచేసి యజమాని సంతకం తప్పనిసరి అని షరతు విధించడంతో యజమాని సంతకం నిబంధన తొలగించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలకు ఎమ్మెల్సీగా ఉన్న కేఎస్ లక్ష్మణరావు అన్ని సందర్భాల్లో అండగా నిలిచారని అన్నారు. ఢిల్లీ రైతాంగ పోరాటానికి మద్దతుగా నిలిచారని, రాజకీయాలకు అతీతంగా కౌలు రైతులు, రైతులు, వ్యవసాయ కార్మికులు కార్మికుల సమస్యలపై నిరంతరం మాట్లాడే వ్యక్తి లక్ష్మణ్ రావు అని అన్నారు. ఈ సమావేశంలో కౌలు రైతుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడ మున్సిపాలిటీలలోని వార్డు, సచివాల యాలలో గుడివాడ మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రతి సమస్యపై ఎదిరించి పోరాడే వ్యక్తి కెఎస్ లక్ష్మణరావు అని ఆర్‌సిపి రెడ్డి అన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంటసాల మండలం పరిధిలోని గ్రామగ్రామాన గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు ఉద్యోగులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న పట్టబద్రులను బుధవారం ప్రజా సంఘాల నాయకులు కలిసి పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావుని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాక రామచంద్ర రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు..


మోపిదేవి మండలంలో...



అవనిగడ్డలో మాట్లాడుతున్న పంచకర్ల రంగారావు


తోట్లవల్లూరు మండలంలో..


ఉంగుటూరు మండలంలో...

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఎండిఒ



ప్రజాశక్తి-పమిడిముక్కల : తడి, చెత్త పొడి చెత్తను వేరు చేయాలని, చెత్త నుండి సంపద కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పమిడి ముక్కల మండల అభివృద్ధి అధికారి డి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని మండల అబివృద్ధి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆయన అన్నారు. చెత్తను రోడ్లపై పడవేయరాదని, గహాల వద్ద చెత్తను వేయాలని గృహాల బుట్టలో వేసిన చెత్తను పారిశుధ్య కార్మికులు తీసుకుని వెళ్తారని అన్నారు. సంపద కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం, హనుమంతపురం, లంకపాలెం, కృష్ణాపురం గ్రామపంచాయతీల కార్యదర్శులు ప్రసాద్ స్వామి, తాళ్లూరు వెంకటరమణ, లక్ష్మీ, విజయ దుర్గ, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.


పోతురాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పోతురాజుకు నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : తను నమ్మిన సిద్ధాంతాల కోసం కార్మిక సంఘాల్లో పనిచేయటం అలాగే పదవీవిరమణ తర్వాత కూడా ఆయన చివరి క్షణం వరకు సిపి ఎంలో అనేక పోరాటాల్లో పాల్గొన్న వ్యక్తి చొక్కాపుల పోతురాజు అని గుడివాడ మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అన్నారు. స్థానిక ఆంజనేయపేటలోని సుందరయ్య భవనంలో కామ్రేడ్ చొక్కాపుల పోతురాజు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నీలం మురళీ కృష్ణారెడ్డి... చొక్కాపుల పోతురాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పామర్రు మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం నుంచి వచ్చి గన్నవరం ఆత్కూరులో పంచాయతీ క్లర్క్‌గా పనిచేసి తర్వాత ఎక్కువ కాలం పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో పనిచేశారన్నారు. ఆయన భార్య కూడా యలమర్రు పీహెచ్సీలో ఏఎన్ఎంగా పని చేస్తూ ఉండేవాళ్ళన్నారు. ఆయన అనారోగ్యంతో ఇటీవల మృతి చెందటం బాధాకరమన్నారు. ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, నాయకులు కే నాగభూషణం, ఓ గంగాధర్, విల్సన్, అప్పారావు, మోషే, ప్రకాష్ రావు, సురేష్, గోపాల్, వై కోటేశ్వరరావు, సురేంద్ర, శ్రీను పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : విద్యా వ్యవస్థ పట్ల ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్కు సరైన అవగాహన లేదని వైసిపి అభిమాని యువ నేత బడే గౌతమ్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డలో శాసనమండలి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందంటూ విమర్శించడాన్ని గౌతమ్ ఖండించారు. గత ప్రభుత్వ కాలంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఎక్కువగా వెళ్లే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహా స్కూల్స్‌గా మార్చి విద్యావ్యవస్థలో నూతన విధానాన్ని తీసుకువచ్చి మొట్టమొదటిసారిగా భారతదేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ కు విద్యలో మొదటి స్థానాన్ని తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కానీ సీనియర్ రాజకీయవేత్త అయి ఉండి వాస్తవాలను వక్రీకరించి విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాలలు నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కార్పెట్ పరుస్తుంటే ప్రశ్నించే పార్టీలో ఉండి ప్రశ్నించలేక గత ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేయడం తగదని సూచించారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద అమలవుతున్న వివిధ రకాల పథకాల రాయితీలను మత్స్యకారులకు అందించి వారి సంక్షేమాభివద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సాయంత్రం ఆయన మత్స్య శాఖ అధికారులతో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద మత్స్యకారుల అభ్యున్నతికి అమలవుతున్న పలు పథకాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ మత్స్యకారుల సంక్షేమాబివృవద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వ యంతో ఎన్నో పథకాలు అమలు అవుతున్నా యని, వాటిపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు .బోట్లు, వలలు, మోటార్ ఇంజన్లు, బోట్లలో బయో టాయిలెట్ల ఏర్పాటు, మత్స్య కియోస్క్ మెషిన్ల ఏర్పాటు, ఐస్ బాక్సులు, ఐస్ ప్లాంట్లు, లోతైన సముద్రంలో చేపల వేట యంత్రాలు తదితర యూనిట్ల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొంత మంది లబ్ధిదారులకు పలు రకాల యూనిట్లకు సంబంధించి సబ్సిడీ రాయితీలు ఇంకా రావాల్సి ఉందని అధికారులు కలెక్టర్ దష్టికి తీసుకురాగా, సంబంధిత అంశాలపై పైఅధికారులకు తెలియ జేసేందుకు లేఖలు సమర్పించాలన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా ఆయా యూనిట్ల మంజూరుకు పూర్తి స్థాయిలో ఆర్థిక చేయుతనిచ్చేలా సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులకు లేఖల ద్వారా తెలియజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ జిల్లా అధికారి నాగబాబు, పలువురు సహాయ సంచాలకులు, మత్స్య అభివద్ధి అధికారులు పాల్గొన్నారు.

మినుములో ఎర్రనల్లిని నిర్మూలించాలి : ఎడిఎ


'పొలం పిలుస్తుంది' నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : మినుము పంటలో ఎర్రనల్లి గుడ్లు తొలగించడానికి రైతులు అన్ని చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ రమాదేవి సూచించారు. బుధవారం గుడివాడ రూరల్ మండలంలోని శేరీవేల్పూరు, సిద్ధాంతం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రమాదేవి మాట్లాడుతూ మినుముపై ఎర్రనల్లి ఉండడం గమనించామన్నారు. పొలాలలో ఎర్రనల్లి రసం పీల్చుటవల్ల ఆకులు ఎండిపోయినట్లు కనిపిస్తున్నాయన్నారు. మొక్కలపై సాలి గూడు అల్లినట్లు, నల్లి గూడు అల్లు కుంటుందన్నారు. పొలంలో ఒక సుడి లాగా మొక్కలు మాడినట్లు కనిపిస్తున్నా యన్నారు. జాగ్రత్తగా గమనించినట్లయితే సూక్ష్మమైనా ఎర్రటి నల్లులు తిరుగుతూ కనిపిస్తున్నా యన్నారు. నల్లి ఉధతి ఎక్కువగా ఉన్నట్లయితే ప్రోపార్గైట్ 57 ఇసి (ఓ మైట్) మందు 2 ఎంఎల్ లీటరు నీటలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ముందుగా ఉధతి ఉన్న చోట పిచికారీ చేయాలన్నారు. అనంతరం రైతులకు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంపై అవగాహన కలింపచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి అనంతలక్ష్మీ, వి.ఎ.ఎ దిలీఫ్, రైతులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : విలేజీ, వార్డు సచివాలయం గుడివాడ ఎంప్లాయీస్ వేల్ఫేర్ అసోసియేషన్‌చే నూతనంగా ఎన్నికైన సభ్యుల అధ్వర్యంలో 2025 కేలండర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి బాలసుబ్రహ్మణ్యం, డివిజనల్ పోలీసు అధికారి దీరజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దారు రామకోటేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావులు అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌డివో, మున్సిపల్ కార్యాలయాలలో ఎంప్లాయీస్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేలండర్‌ను ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చాట్రగడ్డ రాజు, కార్యదర్శి జి.శంకరరావు, ట్రెజరీలు పి.రవికుమార్, పి.రోజా, వైస్ ప్రసిడెంట్‌లు కొడాలి సునీత, కె.మనోజ్ కుమార్, జి.గణేష్, జాయింట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఎస్ఎంఎఫ్‌జి గిన్నిస్ రికార్డు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ సంస్థ పశువుల సంక్షేమం కోసం నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు గిన్నిస్ రికార్డ్ సాధించినట్లు సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంతను మిత్ర తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. పశు వికాస్ డే సందర్భంగా పశువుల ప్రాముఖ్యతను గ్రామీణ ప్రాంతాల వారికి తెలియజేసినట్లు తెలిపారు. పశువుల సంరక్షణా శిబిరాలను కూడా నిర్వహించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సచివాలయంలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సమగ్ర రీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో సర్వే కార్యకలాపాలు కొనసాగించాలని, ప్రతిదశలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కేతనకొండ గ్రామ సచివాలయాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్‌లైన్లో గ్రామానికి సంబంధించి రీసర్వే స్థితిగతులను పరిశీలించారు. గ్రామ పరిధిలో 608 ఎకరాలకు గ్రౌండ్ ట్రూతింగ్ జరిగినట్లు సర్వేయర్లు వివరించారు. ఇందుకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత చేపట్టాల్సిన గ్రామ సభలు, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితరాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా రైతులకు కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు వారి పొలాల సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తెలిపింది. లేనిది నోటీస్ బోర్డులో సమాచారాన్ని పొందుపరుస్తున్నారా? లేదా? తదితర విషయాలను అడిగారు. రైతులకు ఏవైనా సందేహాలుంటే వారితో మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. గ్రామంలో జరిగే రీ సర్వే కార్యకలాపాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. రీ సర్వేతో రైతులకు ఏవిధంగా ఖచ్చితమైన కొలతలతో మున్ముందు రికార్డులు అందుబాటులోకి వస్తాయో వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.వరప్రసాద్, విలేజ్ సర్వేయర్లు, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ముగిసిన హ్యాండ్ బాల్ పోటీలు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులు పాటు జరుగుతున్న హ్యాండ్‌బాల్ మెన్ పోటీలు బుధవారంతో ముగిశాయి. కెబిఎన్ కళాశాల విజయవాడ ప్రథమ స్థానం, పిబి సిద్ధార్థ విజయవాడ ద్వితీయ, ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ, డియర్ కాలేజీ నూజివీడు నాలుగో స్థానాన్ని సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మేజర్ మన్యస్వామి తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొన్న అన్ని జట్ల నుంచి మెరుగైన క్రీడాకారులతో కృష్ణా యూనివర్సిటీ హ్యాండ్ బాల్ టీంను సెలెక్ట్ చేసి ఈనెల 27 నుండి తమిళనాడులో జరిగే దక్షిణ భారత విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొంటారన్నారు.



నిమ్రా దంత వైద్య విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నిజామాబాద్‌లోని మేఘన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి దంత వైద్య విద్యార్థుల కాన్ఫరెన్స్‌లో నిమ్రా దంత వైద్య కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సయ్యద్ అఫ్షా ఫర్హీన్ సైంటిఫిక్ పేపర్ ప్రెజెంటేషన్ విభాగంలో 'రివల్యూషనైజింగ్ డెంటిస్ట్రీ – ద న్యూ ఇరా ఆఫ్ డెంటల్ ఎక్విప్మెంట్' అనే శీర్షికతో చేసిన సైంటిఫిక్ ప్రజెంటేషన్ మొదటి స్థానం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా దంత వైద్యరంగంలో జరుగుతున్న అధునాతన పరిశోధనలు ఎన్నో నూతన పరికరాలను, వైద్య విధానాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నాయి. ఇవి దంత వైద్యంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయి. ఈ నూతన విజ్ఞానాన్ని అర్థం చేసుకోవడం ద్వారా దంత వైద్య విద్యార్థులు తమ రోగులకు అధునాతన వైద్య సేవలు అందించగలుగుతారు. ఈ విషయాలన్నీ ఈ ప్రెజెంటేషన్లో చర్చించబడ్డాయి. కేవలం క్లాస్ రూమ్ బోధనకే పరిమితం కాకుండా, జాతీయ అంతర్జాతీయ స్థాయి సదస్సులు, కాన్ఫరెన్సుల్లో పాల్గొనడానికి తమ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సాహిత్య రెడ్డి తెలిపారు. పేపర్ ప్రజెంటేషన్ చేసిన విద్యార్థినితోపాటు, ఈ ప్రెజెంటేషన్‌కు గైడెన్స్ ఇచ్చిన ప్రోస్తోడాంటిక్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, ఎండోడాంటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీవిద్య, కాన్ఫరెన్సులో పాల్గొన్న ఇతర విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

హర్షా కరాటే స్కూల్ విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - తిరువూరు : బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డ్రాగన్ షోటో ఖాన్ ఆధ్వర్యంలో ఈ నెల16న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే, కుంగ్‌ఫూ, ఛాంపియన్ షిప్ పోటీల్లో తిరువూరుకు చెందిన హర్షా కరాటే స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. కట్టా (కట్ట, కుమిటీ) ప్రథమ స్థానంలో ఎస్‌కె.చాహల్, సాయి కిరణ్ రెడ్డి, ఎస్.కె. వాహిద్, భానుప్రకాష్ రెడ్డి, జి.దేవాన్స్, డి.కార్తిక్, ఆద్విక, సాయి, దియాన్ షి, ప్రణతి, చైతన్య, ద్వితీయస్థానంలో సిహెచ్.రిత్విక్, మానశ్వి, పద్మ, రాజా అయాన్ చంద్, దాక్షణ్య, భోధన కార్తిక్, రియాన్షిత, తృతీయ స్థానంలో వరుణ్, నిహాల్, కుమిదిని విజయ కేతనం వేగురవేసినట్లు హర్షా కరాటే స్కూల్ కోచ్ నాగేశ్వరరావు బుధవారం విలేకర్లకు తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

పట్టుదలతోనే విజయాలు సొంతం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పట్టుదల, స్వయంకృషి ఉంటే తప్పకుండా విజయం సాధించవచ్చని ఇమీస్ మేనేజింగ్ డైరెక్టర్ డి.నాగలక్ష్మి అన్నారు. మస్త్ 2కె25 పేరుతో కె.బి.ఎన్ కళాశాల పి.జి. విభాగం బుధవారం కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మేనేజ్ మెంట్ ఈవెంట్ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఎప్పటికప్పుడు మారుతున్న పోకడలను అవగాహన చేసుకుంటూ తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అకడమిక్ అంశాలతో పాటు కల్చరల్, కో కరికులర్ యాక్టివిటీస్‌కు తమ కళాశాల అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పి.జి.కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్ మాట్లాడుతూ యువతరంలో ప్రతిభను ప్రోత్సహించేందుకు తమ కళాశాల పక్షాన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వ నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు యువతరంలో సృజనాత్మకత అధికంగా ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా మెదడు చైతన్యవంతమవుతుందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 45 కళాశాలల విద్యార్థులు 500 మంది విద్యార్థులు బిజినెస్ క్విజ్, మార్కెట్ మేకర్స్, యంగ్ మేనేజర్, స్టాక్ గేమ్, మూవీ క్విజ్, డ్యాన్స్, మిస్టర్ అండ్ మిస్ మస్త్, ట్రెజర్ హంట్, ఐ.పి.ఎల్. ఆక్షన్, స్పాట్ ఫొటోగ్రఫీ, రీల్ ఇట్ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు ఉసిరిక ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, ఎం.బి.ఎ. విభాగాధిపతి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నాగలక్ష్మి

సామాన్యులకు మెరుగైన దంత వైద్య సేవలు అభినందనీయం

ఐకాన్ దంత వైద్యశాల ప్రారంభోత్సవంలో శివారెడ్డి, విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేదలకు మెరుగైన దంత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, వైద్య విద్యను అభ్యసించి సామాజిక బాధ్యతతో పుట్టి పెరిగిన చోటే వైద్యసేవలు అందించాలనే ఆలోచన ఆచరణలో పెట్టడం స్ఫూర్తిదాయకమని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్ అన్నారు. గుణదల పాత పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన ఐకాన్ దంతవైద్యశాలను బుధవారం ఎన్‌జీజీవో నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్ ప్రారంభించారు. అనంతరం కేవీ శివారెడ్డి మాట్లాడుతూ వైద్య విద్య పూర్తయిన వెంటనే కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేయడం, వాణిజ్య వాతావరణంలో వైద్య సేవలను ఏర్పాటుచేస్తున్న పరిస్థితుల్లో తాను పుట్టి పెరిగిన ప్రదేశంలోనే వైద్యశాలను ఏర్పాటుచేసి, వైద్యసేవలు అందించాలనే ఆలోచనను ఆచరణలో పెట్టిన డాక్టర్ సిహెచ్.ప్రణీత్ నేటితరం వైద్యులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ సామాజిక స్పృహతో ఏర్పాటుచేసిన దంత వైద్యశాలలో పేదలకు కొంతమేరకు రాయితీ కల్పించి మెరుగైన దంత వైద్య సేవలు అందించాలన్నారు. కార్పొరేట్ వైద్యశాలలో ఉద్యోగుల హెల్త్ కార్డులపై వైద్య సేవలందించడంలో యాజమాన్యాలు సరైన రీతితో స్పందించడం లేదని, నగదు రహిత వైద్య సేవలకై ఉద్దేశించిన హెల్త్ కార్డులు నిరుపయోగంగా మారాయన్నారు. ఐకాన్ దంతవైద్యశాఖ వైద్యులు డాక్టర్ సిహెచ్.ప్రణీత్ మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో దంత వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేద మధ్యతరగతి వర్గాల వారికి వైద్య ఖర్చుల్లో కొంతమేరకు రాయితీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. దంతవైద్య శాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి ఎన్‌జీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.జగదీశ్వరరావు, కె.రంగారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, సిహెచ్.మధుసూదన రావు, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సివిఆర్ ప్రసాద్, ఎస్‌కే నజీరుద్దీన్, మాజీ నాయకులు జి.నారాయణరావు, జె.రాజారావు, మహిళా నాయకురాలు కె.శివలీల, స్థానికులు పాల్గొన్నారు.


దంతవైద్య శాలను ప్రారంభిస్తున్న శివారెడ్డి ఎ.విద్యాసాగర్

26న సాహితీవనం

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు సమన్విత ఆధ్వర్యాన 'సాహితీవనం' కార్యక్రమం జరుగుతుంది. విజయవాడ గవర్నరుపేటలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ భవన ప్రాంగణంలో "సాహిత్యవనంలో అక్షర హాలికులుగా ఎలా పాదుకున్నాం ? ఎదుర్కొన్న వెతలు, వివక్ష – అధిగమించడానికి సూచనలు – సలహాలు' అంశంపై ఈ కార్యక్రమం జరగనుంది. వడ్లమూడి పద్మ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో తొలి పలుకులు డాక్టర్ దుట్టా శమంతకమణి పలుకుతారు. వాడ్రేవు వీరలక్ష్మీదేవి, ముంజులూరి కృష్ణకుమారి, శాంతిశ్రీ, బాలాంత్రపు ప్రసూన, కె.ఉషారాణి, కావూరి సత్యవతి పాల్గొంటారు. గోళ్ల నారాయణరావు, సత్యాజీ, అరసవల్లి కృష్ణ, కలిమిశ్రీ, చలపాక ప్రకాష్, అనిల్ డ్యానీ ఆత్మీయ సందేశం ఇస్తారు. కోపూరి పుష్పాదేవి వందన సమర్పణ చేస్తారు.

సామ్‌సంగ్ గెలాక్సీ ఏ06 5జి విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ ఏ06 5జిని విడుదల చేసినట్లు సంస్థ బిజినెస్ హెడ్ ఎం.ఆనంద్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. ఇది సరసమైన ధరకు అద్భుతమైన 5జి అనుభవాన్ని అందిస్తుందన్నారు. అత్యంత సరసమైన బడ్జెట్లో గెలాక్సీ ఏ సిరీస్ 5జి స్మార్ట్‌ఫోన్‌గా, గెలాక్సీ ఏ06 5జి వినియోగదారులకు దాని విశ్వసనీయ పనితీరు, మన్నికతో గరిష్ట విలువను అందించడానికి రూపొందించబడిందన్నారు. గెలాక్సీ ఏ06 5జి అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లలో, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో, ఇతర ఆఫ్‌లైన్ ఛానెల్‌లలో, బహుళ స్టోరేజ్ వేరియంట్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. 64జిబి నిల్వతో 4జిబి రామ్ వేరియంట్ కేవలం రూ.10499 నుండి ప్రారంభ ధరతో గెలాక్సీ ఏ06 5జి నలుపు, బూడిద, లేత ఆకుపచ్చ మూడు రంగుల్లో వస్తుందని తెలిపారు. ప్రత్యేక ఆవిష్కరణ ఆఫర్‌గా, కస్టమర్‌లు కేవలం రూ.129వద్ద సామ్‌సంగ్ కేర్ ప్లస్ ప్యాకేజీతో ఒక సంవత్సరం స్క్రీన్ ప్రొటెక్షన్ ప్లాన్‌ను పొందవచ్చని తెలిపారు.

సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో నేరాల నియంత్రణకు శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని తిరువూరు సిఐ కె.గిరిబాబు కోరారు. తిరువూరు నియోజకవర్గంలోని విసన్న పేటకు చెందిన ప్రవాస భారతీయుడు వల్లభనేని గిరి సిసిఎస్ కెమెరాల ఏర్పాటుకు రూ.50 వేల విరాళాన్ని సీఐకు, సెక్టార్1 ఎస్సై సత్యనారా యణకు అందజేశారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు, గంజాయి ముఠా, దోపిడి దొంగలు సంచరిస్తున్న నేపథ్యంలో నేరపరిశోధనకు, వారిని త్వరితగతిని గుర్తించి కట్టడి చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతా యని సీఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.